





# కరపత్రం

SINCE 2014

గురువారం జూన్ 19 2025 | సంపుటి :0 | సంచిక :244 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## పదేళ్లలో గత ప్రభుత్వం కొత్త విద్యుత్ ప్రాజెక్టు నిర్మించలేదు

▸ప్రజలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ కోసం రూ.13,992 కోట్లు చెల్లించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

2లో..

## తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



2లో..


# ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

## జీ7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ



ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్






2లో..


ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం.

- జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్
- డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి
- తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం

## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

### హైదరాబాద్ అనుకూలమనన్న సిఎం రేవంత్

హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని రేవంత్ వివరించారు. ఇప్పటికే హైదరాబాద్ లో డిఫెన్స్ కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.




2లో..




2లో..

బనకచర్ల ప్రాజెక్ట్ పై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే బనకచర్లకు క్లియరెన్స్ ఇచ్చారని చెప్పారు అర్వింద్. జగన్ ప్రపోజల్ మేరకే కేసీఆర్ ఆమోదం తెలిపారని అన్నారు. హామీల వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. కేసీఆర్ డైరెక్షన్ లో తెలంగాణ సెంటిమెంట్ ను రెచ్చగొట్టడానికి. ఇపుడు కాంగ్రెస్ కూడా డైవర్షన్ పాలిటిక్స్ కోసం బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ కార్యక్రమం పెట్టారని చెప్పారు.

# మూడో రోజు..

## 4 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు: మంత్రి తుమ్మల

రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు ఇవాళ 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైతుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది.

2లో..

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం జూన్ 19 2025

# మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసిన రూరల్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గా నియమితులైన అనసూయ సీతక్క హైదరాబాదులోని మంత్రి క్యాంప్ ఆఫీసులో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి సన్మానించడం జరిగింది.అనంతరం రూరల్ నియోజకవర్గం,నిజామాబాద్ జిల్లా గురించి,పార్టీ బలోపితం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇన్చార్జి మంత్రి అనసూయ సీతక్క నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి చర్చించడం జరిగింది.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

మొదటి పేజీ తరువాయి

ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు.

అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్దాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని



తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్‌ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

# పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**పరిగి కరపత్రం ప్రతినిధి జూన్ 18**




పరిగి మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డులో అర్హులుగా గుర్తించబడిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది.పరిగి శాసన సభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది.ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు అర్హులు గా ఎంపిక అయినందుకు లబ్ధిదారులు ఆనందం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో మూడవ వార్డు ఇంచార్జ్ ఎండి ఏజస్ ,యువజన కాంగ్రెస్ నాయకులు నాగరాజ్, బీసీ యువ నాయకులు అనిల్ ,యువ నాయకులు నర్సింలు ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందియాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి



**పరిగి కరపత్రం ప్రతినిధి జూన్ 18**



పరిగి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్ మోహన్ రెడ్డి పరిగి మున్సిపాలిటి సంబంధించిన ఇందిరమ్మ 299 ఇళ్ల ప్రొసీడింగ్లను అందించారు .పేదవారికి సొంత ఇంటి కల నిజం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు కట్టియాలనే లక్ష్యంతో మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ విడతలో ఇందిరమ్మ ఇండ్లు రానివారికి రెండో విడతలో కచ్చితంగా అందిస్తామని తెలిపారు.ఇప్పటికే రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

త్వరలో 25 కోట్ల రూపాయలతో డ్రైనేజీ,సిసి రోడ్ పనులను ప్రారంభిస్తామని తెలిపారు.పరిగి మునిసిపాలిటి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నా మని తెలిపారు. పేదవారికి ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఉచిత బస్సు వడ్డీ లేని రుణాలు సన్న బియ్యం 500 కే గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇల్లు ఇలాంటి ఎన్నో పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఇప్పటికే రైతు రుణమాఫీ రైతు భరోసా అందించామని వర్షాకాలం రైతుల పెట్టుబడి సహాయ కొరకు ఇప్పటికే రైతుల ఖాతాలలో రైతు భరోసా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా వేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, కమిషనర్ వెంకటయ్య, ఎమ్మార్వో ఆనందరావు,నాయకులు లాల్ కృష్ణ, హనుమంతు ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, పరిగి మండల ఎస్టీసెల అధ్యక్షులు తౌరియా నాయక్, ఎంపీడీవో కరీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం శశికళ,నాయకులు ఘనముని శ్రీనివాస్, కుడుముల యాదయ్య, సురేఖ రెడ్డి,బుర్కని బాలకృష్ణ, అశోక్ ,అక్బర్, చిన్న నరసింహులు, కుడుముల వెంకటేష్, మహిపాల్ , మాణిక్యం, ఆనం ఆంజనేయులు, ఏజాజ్, వెంకటేష్ ,శ్రీధర్ ,రామకృష్ణ రెడ్డి ,రామ్ రెడ్డి ,జగన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో గత ప్రభుత్వం కొత్త విద్యుత్ ప్రాజెక్టు నిర్మించలేదు

మొదటి పేజీ తరువాయి

ఖమ్మం: ప్రజలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ కోసం రూ.13,992 కోట్లు చెల్లించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన విద్యుత్ అంబులెన్స్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. విద్యుత్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామన్నారు. వరదల సమయంలో సిబ్బంది విద్యుత్ పునరుద్ధరణకు ప్రాణాలకు తెగించి పనిచేశారని అభినందించారు. పదేళ్లలో గత ప్రభుత్వం కొత్త విద్యుత్ ప్రాజెక్టు నిర్మించలేదని విమర్శించారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టుల ద్వారానే విద్యుత్ సరఫరా జరుగుతోందని పేర్కొన్నారు.

# మూడో రోజు..

## 4 ఎకరాల వరకు రైతు భరోసా నిధులు: మంత్రి తుమ్మల

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: రాష్ట్రంలో రైతుభరోసా పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లోకి పెట్టుబడి సాయం జమ కొనసాగుతోంది. మూడో రోజు ఇవాళ 4 ఎకరాల విస్తీర్ణం వరకు రైతుభరోసా నిధులు జమ కోసం ప్రభుత్వం మరో రూ.1,313.53 కోట్లు విడుదల చేసింది. మరో 21.89 లక్షల ఎకరాలకు సంబంధించి 6.33 లక్షల మంది రైతులు లబ్ధిపొందుతున్నారు. ఇప్పటి వరకు మొత్తం రూ.5215.26 కోట్లు రైతుభరోసా కోసం విడుదల చేసి 58.04 లక్షల మంది రైతులకు సాయం అందించినట్లైంది. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడో రోజు రైతుభరోసా నిధులు విడుదల చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయం అందిస్తామని స్పష్టం చేశారు. రైతుభరోసా విషయంలో భారాస నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదన్నారు.

“గతంలో భారాస ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడూ సాగు కాలానికి ముందుగా ఇవ్వలేకపోయింది. ప్రతిసారి ఆలస్యంగా రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. రైతుభరోసా పథకం కింద ఎకరాకు రూ.5 వేల నుంచి రూ.6 వేలకు పెట్టుబడి సహాయం పెంచి రైతులకు అందజేస్తున్నాం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఇవ్వాల్సిన యాసంగి సీజన్ సంబంధించిన రైతుబంధు నిధులు ఇవ్వకుండా గత ప్రభుత్వం వదిలేస్తే.. మేం అధికారంలోకి రాగానే ఆ నిధులు కూడా చెల్లించాం. రైతుల సంక్షేమం కోసం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ.77,000 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. సీఎం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం రైతుభరోసా నిధులు జమ చేస్తున్నాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా 9 రోజుల్లో రైతుభరోసా సహాయం పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికైనా భారాస నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని ప్రభుత్వంపై విమర్శలు మానుకోవాలి. లేదంటే రైతాంగం ఎప్పటికీ క్షమించదు”అని మంత్రి తుమ్మల అన్నారు.

# బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

మొదటి పేజీ తరువాయి

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈవో డా, జైతీర్థ్ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీ.ఏ. శ్రీనివాస మూర్తి, తదితరులు సీఎంతో భేటీ అయ్యారు. దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమని చెప్పారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైదరాబాద్‌ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం వాదనలపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలోనే బనకచర్లకు క్లియరెన్స్ : ఎంపీ అర్వింద్

మొదటి పేజీ తరువాయి

బనకచర్ల వల్ల తెలంగాణ జరిగే నష్టం ఎంతో ఉత్తమ్ కు తెల్వదన్నారు. ఉత్తమ్..సగం కాంగ్రెస్..సగం బీఆర్ఎస్ అని ధ్వజమెత్తారు. ఉత్తమ్ పీసీసీ చీఫ్ గా ఉన్నప్పుడు కేసీఆర్ చెప్పిన వాళ్లకే టికెట్ ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ బీజేపీపై బురద జల్లే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. స్థానిక సంస్తల ఎన్నికల కోసం నాటకాలాడుతున్నారని విమర్శించారు అర్వింద్.

ఆల్ పార్టీ ఎంపీల సమావేశంలో కూడా ఏమి ఉండదన్నారు. తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఉత్తమ్ కు అవగాహన లేదన్నారు. ఎన్ని టీఎంసీలు అవసరం, ప్రాజెక్టుల వ్యయం ఎంత అనేది తెల్వదన్నారు. ఓ వైపు సీఎం రేవంత్ రెడ్డి డబ్బుల్లేవంటారని..ఒక్కొక్కరు ఒక్కో విధంగా మాట్లాడుతారని విమర్శించారు. ఏపీ,తెలంగాణ మధ్య ముదురుతోన్న బనకచర్ల వివాదంపై తెలంగాణ ప్రభుత్వం ఆల్ పార్టీ ఎంపీలతో సమావేశం అయ్యింది. బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నారు ఉత్తమ్. బీఆర్ఎస్, బీజేపీ,ఎంఐఎం,కాంగ్రెస్ నుంచి పలువురు రాజ్యసభ, లోక్ సభ ఎంపీలు హాజరయ్యారు.

# తెలంగాణ రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఏపీ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అఖిలపక్ష ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో పాటు, భాజపా ఎంపీలు డీకే ఆరుణ, రఘునందన్‌రావు, భారాస ఎంపీ రవిచంద్ర, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. “గోదావరి-బనకచర్లపై అన్ని పార్టీలతో చర్చలు జరుపుతున్నాం. రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. గోదావరి-బనకచర్లపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి ఫీజిబులిటీ నివేదిక సమర్పించింది” అని వివరించారు.

# కోరుట్ల క్రీడాకారుల కల సాకారం




## - వెటర్నరీ కాలేజీ ఎదుట 5 ఎకరాల స్థలం కేటాయింపు

కొండబత్తిని అమర్ నాథ్, కోరుట్ల టౌన్ ప్రతినిధి

కోరుట్ల లో క్రీడా మైదానం కోసం ప్రభుత్వం నుండి స్థల కేటాయింపు చేయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే గారికి,కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి శ్రీ నర్సింగరావు గారికి కోరుట్ల క్రికెట్ క్లబ్ తరపున,సమస్త క్రీడాభిమానుల తరపున ప్రముఖ న్యాయవాది,కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ న్యాయ సలహాదారు శ్రీ బోయిని సత్యనారాయణ గారు కృతజ్ఞతలు తెలియజేశారు.

**- కోరుట్లలో దాదాపు 60, 70 సంవత్సరాల క్రితం అప్పటి బల్దియా కమిటీ గా పిలువబడ్డ కోరుట్ల మున్సిపల్ చైర్మన్ దివంగత శ్రీ వాసం శంకరయ్య నాయకత్వంలో కోరుట్ల ప్రజల శ్రమదానం తో నిర్మించిన ప్రభుత్వ పాఠశాల చుట్టూ ఉన్న ఖాళీ స్థలం ఆటల కొరకు ఉపయోగించబడుతూ వచ్చింది**

ఈ ఉన్నత పాఠశాల చుట్టూ ఉన్న బహిరంగ స్థలం మెల్ల మెల్లగా ఆక్రమణలకు గురవుతూ వచ్చింది. ఇదే పాఠశాల ఆవరణలో జూనియర్ కాలేజ్ కూడా ప్రారంభించబడింది.ఈ హై స్కూల్,జూనియర్ కాలేజ్ కు ఉన్న బహిరంగ స్థలం కోరుట్ల ప్రజల ఏకైక మైదానంగా ప్రజలకు ఉపయోగ పడుతూ వచ్చింది.గేమ్స్ టోర్న మెంట్లకు, పండగలకు,ఎగ్జిబిషన్ల కొరకు, ఎన్నికల బహిరంగ సభల కొరకు కూడా ఉపయోగించబడుతూ వస్తున్నది.

అప్పటి జనాభాకు ఉపయోగపడిన ఈ స్థలం ఇప్పటి విద్యార్థుల సంఖ్యకు, పట్టణ జనావసరాలకు సరిపోవడం లేదు.కాబట్టి కోరుట్ల కొరకు ఇంకొక బహిరంగ క్రీడా స్థలం అవసరమని గుర్తించిన క్రికెట్ అసోసియేషన్ సభ్యులు రాజకీయ నాయకులను అభ్యర్థిస్తూ వచ్చారు.ఎట్టకేలకు కోరుట్ల పై ప్రేమతో కాంగ్రెస్ నాయకుడు శ్రీ జువ్వాడి నరసింగరావు గారు, ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారు పట్టుదలతో కోరుట్లలో మరో క్రీడా స్థలానికి 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మంజూరు చేయించడం ఎంతో హర్షించదగిన విషయం అని బోయిని సత్యనారాయణ గారు తెలిపారు.మొత్తానికి, ఎన్నో ఏళ్లుగా ప్రత్యేక క్రీడా మైదానం కోసం ఎదురు చూస్తున్న క్రీడాకారుల కల సాకారం అయిందని, కోరుట్లతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కోరుట్లలో, ఇటీవల నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ చివరి రోజున జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ నర్సింగరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఆ కార్యక్రమంలో న్యాయవాది బోయిన సత్యనారాయణ మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా కోరుట్ల పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం ఒక్కటి మాత్రమే ఉందని, క్రీడాకారులకు, ముఖ్యంగా క్రికెట్ క్రీడాకారులకు సరిపోయిన మైదానం లేదని నాయకులకు తెలియజేశారు.

మెరుగైన వసతులతో కూడిన ప్రత్యేక మైదానం కోసం స్థలం కేటాయించేలా చూడాలని బోయిని సత్యనారాయణ కోరారు.

గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తనతోపాటు చదువుకున్న ఆది శ్రీనివాస్ కు పాత రోజులను గుర్తుచేస్తూ క్రీడా మైదానం కోసం ఐదు ఎకరాల స్థలం కేటాయించేలా చూడాలని సత్యనారాయణ విజ్ఞప్తి చేసారు.

ఆది శ్రీనివాస్ తో పాటు జువ్వాడి నరసింగరావు కు విన్నవించిన వెంటనే నాయకులిద్దరూ కోరుట్ల క్రీడాకారుల విన్నపాన్ని మన్నించి స్టేడియం స్థల కేటాయింపు కొరకు తీవ్ర ప్రయత్నం చేసారు.

ఈ క్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలిసి శ్రీ జువ్వాడి నరసింగరావు గారు వెటర్నరీ కళాశాల వద్ద 5 ఎకరాల స్థలాన్ని క్రీడా మైదానం కోసం మంజూరు చేయించడం పట్ల న్యాయవాది సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడ నర్సింగరావు తో కలిసి కోరుట్ల ప్రముఖులు,క్రీడా కారులు,క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కలిసి క్రీడా మైదానాన్ని పరిశీలించారు.

క్రీడా మైదానం కోసం 5 ఎకరాల స్థలం కేటాయింపుకు కృషిచేసిన నాయకులకు అడ్వకేట్ సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వెటర్నరీ కళాశాల ఎదుట నూతనంగా నిర్మిస్తున్న జూనియర్ సివిల్ కోర్టుకు సమీపంలో ఈ క్రీడా మైదానం ఏర్పాటు కానుండడంతో క్రీడాకారులతో పాటు కోరుట్ల పట్టణ ప్రజల్లో సంతోషం నెలకొందని అన్నారు.

**- కోరుట్ల అభివృద్ధి కొరకు అప్పటి ఎమ్మెల్యే,రాష్ట్ర మంత్రిగా పనిచేసిన దివంగత శ్రీ జువ్వాడి రత్నాకర రావు గారి బాటలో పయనిస్తున్న వారి కుమారుడు శ్రీ జువ్వాడి నర్సింగ రావుతో పాటు, ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే శ్రీ ఆది శ్రీనివాస్ గారికి కోరుట్ల ప్రజల తరపున, చుట్టు పక్కల గ్రామాల ప్రజల తరపున కోరుట్ల క్రికెట్ అసోసియేషన్ సభ్యుల తరపున శ్రీ బోయిని సత్యనారాయణ గారు ధన్యవాదాలు తెలియజేసారు**

ఈ స్థలం లో సుందరమైన అధునాతనమైన స్టేడియం నిర్మించాల్సిన అవసరమున్నది.ఈ స్థల స్వాధీనం తర్వాత స్టేడియం నిర్మాణ మంజూరు గురించి ప్రభుత్వం,స్థానిక దాతలు,ప్రజలు కూడా తగిన సహకారం అందించాలని న్యాయవాది బోయిని సత్యనారాయణ కోరారు.

**- నగర్ శోభ సంతరించుకుంటున్న కోరుట్ల**

మెటుపల్లి నుండి వస్తుంటే, కోరుట్ల ఎంట్రెన్స్ లోనే వెటర్నరీ కళాశాల ఉందని, కోర్టు భవనం ఇప్పుడు క్రీడా మైదానం వల్ల కోరుట్ల ఒక కొత్త సొబగులు పొదుగుని అందంగా ముస్తాబవుతున్నదని, ఈ అభివృద్ధి ఇటు కోరుట్ల అటు మెటుపల్లి పట్టణాలకు ఒక ఆకర్షణ గా వెలుగొందే అవకాశమున్నది ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రైతు భరోసా నిధుల విడుదల

గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి




ప్రస్తుత వానాకాలం 2025-26 సంవత్సరం కు గాను రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా, పెట్టుబడి సహాయం కింద ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున ప్రతి రైతుకు అందించడం జరుగుతుంది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం నిధుల విడుదల చేయగా బుధవారం వరకు ఇబ్రహీంపట్నం మండలంలో 11090 మంది రైతులకు గాను 8392 మంది రైతులకి 6.15 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది.మండలలో నాలుగు క్లస్టర్ లలో రైతు భరోసా అందిన రైతుల సంఖ్య మరియు డబ్బుల వివరాలు...గోదూర్ క్లస్టర్ పరిధి లో 2053 మంది రైతులకి 1.55 కోట్ల రూపాయలు..

ఇబ్రహీంపట్నం క్లస్టర్ పరిధి లో 2069 మంది రైతులకి 1.49 కోట్ల రూపాయలు..
వర్షకొండ క్లస్టర్ పరిధి లో 2231 మంది రైతులకి 1.63 కోట్ల రూపాయలు..
వేములకుర్తి క్లస్టర్ పరిధి లో 2039 మంది రైతులకి 1.46 కోట్ల రూపాయలు జమ అయిన్నట్లు ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ అధికారి శ్రీ ఆకు రాజ్ కుమార్ తెలిపారు.

# పేదింటికి ఆసరా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్.....

**- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**
**- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



**చందంపేట,కరపత్రం ప్రతినిధి జూన్ 18:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ లినేనావత్ బాలు నాయక్ అనంతరం చందంపేట మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....మీ ఇంటి పెద్దకొడుకుగా చెబుతున్నా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదీ.మొదటి విడతలోఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరు అధైర్య బాధపడవద్దు. విడతల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి అని పేర్కొన్నారు.ఇళ్ల లేని పేదలకు గృహ నిర్మాణం కల నెరవేర్చే ఇందిరమ్మ ఇండ్లు పథకం ఎంతో గొప్పది. ఈ పథకం ద్వారా వేలాది మంది ఆశ్రయహీనులు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటున్నారు. ప్రతి లబ్దిదారుడు తన ఇంటిని సురక్షితంగా, భవిష్యత్తును బలపరిచే విధంగా నిర్మించుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొర్రెములలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటన



కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

మేడ్చల్ జిల్లా పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొర్రేముల గ్రామం శివారులో ఏకశిలా నగర్ బాధితుల ఫిర్యాదు మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం పర్యటించారు. దాదాపు 149 ఎకరాలలో వెలిసిన ఏకశిలా నగర్ లో నాడు కొనుగోలు చేసి మోసపోయిన ప్లాట్ బాధితులు హైడ్రాను ఆశ్రయించడంతో కమిషనర్ రంగనాథ్ పర్యవేక్షించారు. హైడ్రా ద్వారా తమకు త్వరితగతిన న్యాయం జరుగుతుందని ఆశ్రయించినట్లు ఏకశిలా నగర్ బాధితులు పేర్కొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం... జి ఎం ఆర్...

**దేవరకద్ర,కరపత్రం ప్రతినిధి జూన్ 18:** ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మూసాపేట్ మండలంకు చెందిన వివిధ గ్రామాల ఇందిరమ్మ ఇండ్ల (255 మంది) లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఇండ్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని అన్నారు, గత ప్రభుత్వం చేసిన అప్పులకు, మిత్తిలు కట్టుకుంటూనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి, చిప్ప చేతికిచ్చిన ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్కటిగా హామీలను నెరవేరుస్తున్నామన్నారు, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, 500 బోనాస్, సన్న బియ్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల, దౌర్భాగ్య ఎమ్మెల్యే పాలనలో మూసాపేట్ లో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే జియంఆర్

# బోడుప్పల్‌లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి



ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని హిమగిరి కాలనీలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూరి అజయ్ యాదవ్ సహకారంతో 20 లక్షల నిధులతో సీసీ రోడ్ పనులకు రెండవ డివిజన్ ఇన్‌చార్జ్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొత్త ప్రభాకర్ గౌడ్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు కుర్రి శివశంకర్, మూడవ డివిజన్ ఇన్‌చార్జ్ పిట్టల యాదగిరి, గాంధీభవన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అజ్మీరా గణేష్ నాయక్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో బిజెపి నాయకులు మంగళవారం రోజు మొక్కలు నాటారు.నరేంద్ర మోడీ కేంద్రంలో 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, సుపరిపాలన వారోత్సవంలో భాగంగా మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు ఎక్కల్ దేవి శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు పుష్ప మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తీరనున్న పేదల సొంతింటి కల



కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

పేదవారికి సొంత ఇంటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ పథకం అమలు చేయడం జరుగుతుందని మేడ్చల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రమణ రెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా బుధవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు లబ్ధి దారులతో కలిసి శంకుస్థాపన చేసిన ఎల్లంపేట మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు.

# అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి...

**నారాయణఖేడ్,కరపత్రం ప్రతినిధి జూన్18:** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని శాస్త్రినగర్ లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.....అంగన్వాడి కేంద్రాలే పిల్లల భవిష్యత్తుకు మొదటి మెట్టు కావున అంగన్వాడి కేంద్రాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ మొత్తం లో దృష్టి పెట్టమని అన్నారు.ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వం పాఠశాలలు మరియు అంగన్వాడి కేంద్రాలను తీర్చిదిద్దుతున్నాం అందుకు అనుగుణంగానే పాఠశాలలో పాఠశాలలు ప్రారంభం కాకముందే విద్యార్థులకు నోటు పుస్తకాలను మరియు యూనిఫాంలను పాఠశాల ప్రారంభం రోజే విద్యారులకు అందిస్తున్నాం అని అన్నారు.పాఠశాలలోనే కాకుండా అంగన్వాడీ కేంద్రంలో కూడా నూతనంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా కొత్త పద్ధతిలో అంగన్వాడీ పిల్లలకు కూడా యూనిఫాంలను ప్రభుత్వం అందిస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో ఆరోగ్యంగా పటిష్టంగా ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఆలోచించి ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి బుధవారం రోజున గుడ్డు బిర్యానీ కూడా అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.అనంతరం పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేయించి పిల్లలకు ఎగ్ బిర్యానీ ఎమ్మెల్యే గారు వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శేట్కర్,మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,రాజేష్ చౌహాన్ మున్సిపల్ కౌన్సిలర్,



తాహెర్ అలీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,పండరిరెడ్డి, ముంతాజ్ సెట్,రామకృష్ణ మాజీ ఎంపీటీసీలు,ముదిరాజ్ శంకర్, సర్దార్ నాయక్, నర్సింలు,మరియు అంగన్వాడి అధికారులు మరియు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇండ్లు ఇందిరమ్మ ఆశయానికి మరోసారి ప్రాణం పోసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్



**మహబూబాబాద్,కరపత్రం ప్రతినిధి జూన్ 18:** మహబూబాబాద్ మండలం, నడివాడ, గడ్డి గూడెం, గడ్డిగూడెం తండా, గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి, అధికారికంగా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ......ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని పక్కా ఇంటితో ఓ బీదవాడ జీవితం మారుతుందని ఎమ్మెల్యే డా,,మురళీ నాయక్ అన్నారు.చిరకాలంగా ఆశతో ఎదురుచూస్తున్న వసతి కల కలలు కనే రోజు ఇది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదల కలల రాజధాని 'ఇంద్రమ్మ రాజ్యం' పునరుజ్జీవించిందని" ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. అర్హులందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం.ఎవరూ పక్కన పడిపోవద్దు. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరినీ పరిశీలించి, నిజమైన అర్హులైన వారికి ఇళ్లు అందేలా అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా నియమిస్తున్నాం అని తెలిపారు.గ్రామాలలో అందరినీ సమన్వయం చేసుకొని సమిష్టి నిర్ణయంతో లబ్ధిదారుల ఎంపిక జరగాలని అన్నారు. వచ్చే మూడు ఏళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని హామీ ఇచ్చారు. నిర్మాణాలలో నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పర్యవేక్షణ కొనసాగుతుందనీ, అర్హులకే మొదట ప్రాధాన్యం ఇస్తామన్న విషయాన్ని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఐ నూతన కమిటీ ఎన్నిక...



**మంచిర్యాల,కరపత్రం ప్రతినిధి జూన్ 18:** జిల్లా లోని తాండూర్ మండలం మాదారం 5 ఇంక్లైన్ గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన కమిటీని ఎన్నుకొని సిపిఐ జిల్లా సమితి సభ్యులు.మాట్లాడుతూ పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి. బ్యాంకుల ద్వారా పోడు భూములకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందించి సాగు చేసుకునే విధంగా సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేద మధ్యతరగతి రైతులకు పోడు పట్టాలు అందచేయాలని ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడుస్తున్న ఇంకా రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని తక్షణమే నిరుపేద రైతు లందరికీ పోడు పట్టాలు ఇచ్చి వారికి బ్యాంకు ద్వారా రుణ సౌకర్యాన్ని కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ గ్రామ నూతన కమిటీ ఎన్నిక జై నేని లక్ష్మి కార్యదర్శిగా పెరుగు శ్యాం కుమార్ సహాయ కార్యదర్శిగా బింగి సురేష్ కోశాధికారిగా ఎన్నిక చేయడం జరిగినది. కౌన్సిల్ సభ్యులుగా జంగాపల్లి చిన్నక్క. పూల వేణి సత్తమ్మ. బోర్లా కుంట దుర్గయ్య. సుంకరి శ్రీలత. సుంకరి భాగ్య. పూల వేణి శ్రీనివాస్. జంగంపల్లి రాజమణి. సోయం గంగక్క. జై నేని అంజలి. సుంకరి ప్రమీలత. ఎన్నుకోవడం జరిగినది.

# రైతుల శ్రేయస్సు కోసమే రెవెన్యూ సదస్సులు..

- మండల డిప్యూటీ తహసిల్దార్ జి సుధీర్.....
-మహమ్మదాపురం లో రెవెన్యూ సదస్సులో 181 దరఖాస్తులు.....



**తిరుమలాయపాలెం,కరపత్రం ప్రతినిధి జూన్ 18:** రైతుల శ్రేయస్సు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం-2025 తీసుకువచ్చిందని మండల డిప్యూటీ తహసిల్దార్ జి సుధీర్ అన్నారు. తిరుమలాయపాలెం మండలం మహమ్మదాపురం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ..
గ్రామాల్లో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందన్నారు. రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ భూమి సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలన్నారు. మండలంలో మహమ్మదాపురం తో పాటు కాకరవాయి, ఏనకుంట తండా, సోలిపురం, శుద్ధ వాగు తండా, మంగలి బండ తండా, రఘునాధపాలెం, జుపడ, బీరోలు, హస్నాబాద్, పాతర్లపాడు వివిధ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు జరిగినట్లు తెలిపారు. మహమ్మదాపురం రెవెన్యూ సదస్సులో 181 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని ఆన్లైన్లో పొందుపరిచినట్లు వివరించారు. రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులకు త్వరలోనే ప్రభుత్వం పరిష్కారం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల గిర్ధ వార్ జె. లక్ష్మయ్య జూనియర్ అసిస్టెంట్స్ రాధిక,జోష్ణ, రికార్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ రావు,ఓ.ఎస్. సత్యనారాయణ పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు.

**మంచిర్యాల, కరపత్రం ప్రతినిధి,జూన్ 18:** జిల్లా తాండూర్ మండలం నీలయపల్లి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగినది అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యులు .కొండు బానే ష్ మాట్లాడుతూ సిపిఐ100 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో అనేక ఉద్యమంలో పోరాటాలు కొనసాగించారని భూమి కోసం భుక్తి కోసం అనేక పోరాటాలు కొనసాగించాలని దేశ స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటాలు కొనసాగించారని ప్రత్యేక రాష్ట్రాలు విభజన కోసం పనిచేశారని ఆయన అన్నారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మంచిర్యాల జిల్లా 4. వ మహాసభలను ఈనెల 21న బహిరంగ సభ 22న ప్రతినిధుల సభ ఉంటుందని అన్ని వర్గాల ప్రజలు మంచిర్యాల పట్టణానికి వచ్చి ఈ



మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. సిపిఐ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ఎడ్ల గోపాల్ గ్రామ కార్యదర్శిగా. ఊరడి లచ్చన్న సహాయ కార్యదర్శిగా. శ్రీనివాస్ కోశాధికారిగా కౌన్సిల్ సభ్యులుగా. బొంతల భూమయ్య. కోయ పోచన్న. మేడి గణేష్. ఊరడి రవి. విగ్నేష్. రాజేష్. రా మెల్ల లక్ష్మి ను ఎన్నుకోవడం జరిగినది.

# ఉద్యమకారులు, నిరుద్యోగులతో చెలగాటం ఆడొద్దు.....

- ఉద్యమకారులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నెరవేర్చాలి..జస్టిస్ చంద్రకుమార్....
- ప్రజాస్వామ్య తెలంగాణ కోసం మరో ఉద్యమం చేయాలి..పాశం యాదగిరి....



**హన్మకొండ,కరపత్రం ప్రతినిధి,జూన్18:** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించి ఎన్నో త్యాగాలు చేసిన తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, ఉద్యమకారులు, నిరుద్యోగులతో చెలగాటం నిప్పుతో చెలగాటం ఆడినట్లు అవుతుందని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులు ఎన్నో కష్టాలు పడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో పొందుపరచిన అంశాలైన ఉద్యమకారులను గుర్తించి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం, విద్యార్థులు, ఉద్యమకారులపై కేసులను ఎత్తివేయాలని, అమరుల కుటుంబాలకు ఉద్యోగంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వడం కోసం వెంటనే ప్రకియ ప్రారంభించాలని అన్నారు. ఉద్యమకారుల గుర్తింపు కోసం చట్టబద్ధమైన కమిటీని నియమించి మార్గదర్శకాలను ప్రకించాలని, భౌతికంగా నష్టపోయిన వారికి, ఉద్యోగ అర్హత వయసు కోల్పోయిన వారికి ఉపాధి కల్పించాలని, ఉద్యమకారులకు 25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించి ఆరోగ్య భద్రత కల్పించాలని, ఉద్యమకారులకు బస్సుల్లో, రైళ్లలో ఉచిత ప్రయాణం కల్పించాలని, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం, ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రపంచంలో ఎక్కడైనా స్వేచ్ఛ, స్వాతంత్రం, వెలుగు లభించిందంటే ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాల వల్లనేనని అలాంటి ఉద్యకారులను ఆదుకోవడంలో ప్రభుత్వం అలసత్వం వీడాలని అన్నారు. ఉద్యమకారుల ఆకాంక్షలు సాధించుకోవడానికి మరో ఉద్యమానికి తెలంగాణ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ న్యాయవాది పాశం యాదగిరి, అరుణోదయ విమలక్క, సాంస్కృతిక సమాఖ్య చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ తెలంగాణ వస్తె ప్రజల జీవితాలు బాగుపడుతాయని నక్సలైట్లు ప్రాణ త్యాగాలు చేశారని, ఎన్నో ఉద్యమాలు జరిగాయని, తెలంగాణలో నేటికి భూ పంపిణీ జరగలేదని, ఫార్మా కంపెనీల, కాలుష్యం ఆగలేదని, ఓపెన్ కాస్ట్ ల విధ్వంసం ఆగలేదని, ఆధిపత్య వర్గాల దోపిడీ ఆగలేదని అన్నారు. గద్దర్, మారోజు వీరన్న లాంటి త్యాగధనులు కలలు కన్నా తెలంగాణ కోసం ఉద్యమకారులు మరో ప్రజాస్వామిక ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యమకారులు ఉద్యమాలతో పాటు రాజకీయ యుద్ధానికి సిద్ధం కావాలని, రాజకీయ అధికారం ద్వారానే ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్రాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమానికి న్యాయవాది సామాజిక తెలంగాణ ఫ్రంట్ అధ్యక్షులు వెన్నపూజ పరుషరాజు స్వాగత వచనాలు పలుకగా వివిధ సంఘాల నాయకులు బత్తుల సిద్ధేశ్వర్లు, పసునూరి రవీందర్, మన్నారం నాగరాజు, పటేల్ వనజ, ఏటిగడ్డ అరుణ, అంబు రాథోడ్, బుల్లెట్ వెంకన్న, రఫీ, డాక్టర్ చీమ శ్రీనివాస్, గోధుముల కుమారస్వామి, చాపర్తి కుమార్ గాడ్గే, సోహర బేగం, కోలా జనార్దన్ గౌడ్, రామగిరి ప్రకాష్, సింగారపు అరుణ, కొంగర నరహరి, పోత సునీత, మందల వరలక్ష్మి, దురిశెట్టి వెంకటలక్ష్మి, తాటికొండ సద్గుణ, సాదం రాజన్న, సుజ్జి, సాయిరాం, కేడెల ప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో స్థానిక సందడి




రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పరోక్షంగా ఆదేశించడంతో గ్రామాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. స్థానిక సంస్థలపై మంత్రులు తలోమాట చెప్పడం.. ఏకంగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ జోక్యం చేసుకోవడం.. వీటన్నిటి నేపథ్యంలో చర్చలు సాగుతున్నాయి. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి రిజర్వేషన్లు పూర్తయ్యాకే ఎన్నికలంటూ చెప్పడమూ గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది.

వరుస చర్యలతో..: ఈ ఏడాది వర్షాలు బాగా కురవడం, రైతు భరోసా, దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ, రూ.10 లక్షల లోపు పనులకు నిధుల మంజూరు తదితరాలు చూస్తుంటే ఎన్నికల వాతావరణం దగ్గరపడుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జనంలోకి రావాలంటే కనీసం రెండు, మూడు పథకాల ద్వారా ప్రజలకు లాభం చేకూరిస్తేనే ఫలితం ఉంటుందని అధికార పార్టీ భావిస్తోంది. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల పరిధిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జనరల్ కేటగిరీలకు చెందిన నాయకులు ఎవరికి వారు అంచనాలు వేసుకుంటున్నారు.